www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 51 | శుక్రవారం | 13, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# జమిలికి జై

## వన్ నేషన్ వన్ ఎలక్షన్

## పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం

- 'ఒక దేశం ఒక ఎన్నికల' బిల్లుకు ఆమోదం
- దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్
- 1967 తర్వాత మళ్లీ జమిలి ఎన్నికలు
- జమిలి జరిగిన వంద రోజులకు దేశంలో అన్ని స్థానిక సంస్థలకూ ఒకేసారి ఎన్నికలు
- ఆమోదించిన కేంద్రమంత్రి వర్గం



న్యూఢిల్లీ,డిసెంబర్ 12(వార్త వేదిక సూర్య): జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు

మిగతా 2లో..

# ఆర్ఆర్ఆర్ సాంకేతిక, ఆర్థిక అనుమతులు ఇప్పించండి

- హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి
- హైదరాబాద్-విజయవాడ ఆరు వరుసల విస్తరణ డీపీఆర్ ఆమోదించండి
- జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య): రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రాత్రి సమావేశమయ్యారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. దక్షిణకాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్ తో అనుసంధానించే ఎన్.హెచ్-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివృద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం

మిగతా 2లో..

# 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేశ్

- పిన్నవయస్సులో ఛాంపియన్‌గా అవతరించిన గుకేశ్
- గుకేశ్‌కు రాష్ట్రపతి, ప్రధాని అభినందనలు
- మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్
- గుకేశ్ పేరు సుస్థిరంగా నిలుస్తుందన్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,డిసెంబర్ 12(వార్త వేదిక సూర్య): భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడు. చివరిదైన 14వ గేమ్‌లో చైనాకు చెందిన లిరెన్‌ను ఓడించిన గుకేశ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నాడు. అత్యంత చిన్న వయసులో 18 ఏళ్లకే గుకేశ్ ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. మొత్తం 14 గేమ్‌లలో గుకేశ్ 3, లిరెన్ 2 గేమ్‌లో విజయం సాధించారు. తొమ్మిది గేమ్‌లు డ్రా అయ్యాయి. ఈ క్షణం కోసం తాను పదేళ్లుగా కలలు కన్నానని గుకేశ్ అన్నాడు. తన కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ విజయాన్ని తాను ఊహించలేదని, ఈ ఘనత సాధించగానే భావోద్వేగానికి లోనయ్యానన్నాడు. తన దృష్టిలో లిరెన్ నిజమైన ప్రపంచ ఛాంపియన్ అని పేర్కొన్నాడు. లిరెన్‌కు అతను ధన్యవాదాలు తెలిపాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిన గుకేశ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఎక్స్ వేదికగా వారు ట్వీట్ చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలిచినందుకు గుకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు... మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్ చేశారు. గుకేశ్ విజయం చారిత్రాత్మకమైనది... ఎంతోమంది

మిగతా 2లో..



# జర్నలిస్ట్‌పై దాడి తప్పే..

- మీడియాపై దాడి చేయాలని నేను అనుకోలేదు
- ఆరోజు చీకట్లో ఈ ఘటన జరిగింది
- మీడియా ముసుగులో నాపై దాడికి అవకాశం ఉందని ఆలోచించా
- జర్నలిస్ట్‌కి తగిలిన దెబ్బకు నేను చాలా బాధపడుతున్నా
- ఆ మీడియా ప్రతినిధి నా తమ్ముడు లాంటివాడు
- అతని ఫ్యామిలీ గురించి నేను ఆలోచిస్తున్నా
- నా ఫ్యామిలీ గురించి ఆలోచించేది ఎవరు?
- మరో ఆడియో వదిలిన మోహన్ బాబు

హైదరాబాద్, డిసెంబర్ 12 (వార్త వేదిక సూర్య): జల్‌పల్లిలోని తన నివాసంలోకి మంచు మనోజ్ వెంట చొరబడిన జర్నలిస్ట్‌పై దాడి

మిగతా 2లో..



# తెలంగాణకు కేంద్రీయ విద్యాలయాలు ఇవ్వండి

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య): తెలంగాణకు కేంద్రీయవిద్యాలయాలు కేటాయించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి ని కలిసి ఇటీవల రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో రాష్ట్రానికి ఒక్క కేంద్రీయ విద్యాలయం కూడా కేటాయించలేదని,

మిగతా 2లో..



# రేవంత్ రెడ్డి ఏడాది పాలనతో గురుకులాలు, హాస్టళ్ళు ఆగం

- శిక్ష ముఖ్యమంత్రికి వేయాలి
- ఒక ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ కు వెళ్లి విద్యార్థుతో భోజనం చేసావా?
- ఒకనాడైనా విద్యార్థులను పరామర్శించావా?
- ఆరు నెలలుగా మెస్ చార్జీల చెల్లింపులు జరగలేదు
- 8 నెలల నుండి జీతాలు చెల్లించకపోతే వారు ఎలా పని చేస్తారు?
- 49 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకుంది
- సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రశాంత్ నగర్ ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ హాస్టల్ అకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,(వార్త వేదిక సూర్య): రేవంత్ రెడ్డి ఏడాది పాలనతో గురుకులాలు, హాస్టళ్ళు అన్ని ఆగమైపోయిన పరిస్థితి. రేవంత్ రెడ్డి పాలనలో వేలాదిమంది విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారు. 49 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకుంది ప్రభుత్వం. 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న టువంటి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. కెసిఆర్ 1000 పైగా గురుకులాలు స్థాపించి గురుకులాల గౌరవాన్ని ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో పెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎస్సీ ఎస్టీ హాస్టళ్ళకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల

మిగతా 2లో..

# కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ,డిసెంబర్ 12(వార్త వేదిక సూర్య): దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన

మిగతా 2లో..



# ధరణి పోర్టల్ ప్రక్షాళన..!

## ధరణి పోర్టల్ సేవలు నిలిపివేత

- డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా నిలుపుదల
- డిసెంబర్ 16వరకు సేవలకు అంతరాయం
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 12 (వార్త వేదిక సూర్య): ధరణి పోర్టల్ సేవలకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. డిసెంబర్ 16వ తేదీ వరకు పోర్టల్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని ఓ ప్రకటనలో పేర్కొంది. డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 16వ తేదీ ఉదయం వరకు అప్ గ్రేడ్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని వివరించింది. ధరణి పోర్టల్ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఇదే విషయంపై ఇటీవలే మీడియాతో మాట్లాడిన మంత్రి పొంగులేటి.. కీలక విషయాలను వెల్లడించారు. నిపుణుల కమిటీ రిపోర్టు ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలని చూస్తున్నామన్నారు. ప్రజలకు మంచి జరిగేలా ధరణి పోర్టల్‌లో మార్పులు చేస్తామని చెప్పుకొచ్చారు. 2020 ఆర్వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్వోఆర్ చట్టం తెస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని 9వ తేదీ

మిగతా 2లో..

# జైలులో లగచర్ల రైతుకు గుండెపోటు

- బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
- తెలంగాణ పోలీసులు మరో దారుణం
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ
- ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక

హైదరాబాద్,డిసెంబర్ 12 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో లగచర్ల రైతుల పోరాటం తీవ్ర రాజకీయ పరిణామాలకు దారి తీసిన విషయం తెలిసిందే. అయితే అధికారులపై దాడికి పాల్పడ్డారనే

మిగతా 2లో..





# రైతుకు బేడీలు వేయడం అమానవీయం

- రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం
- లగచర్ల రైతులకు అండగా ఉంటాం
- గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 12 (వార్త వేదిక సూర్య): గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# పౌష్టికాహార ప్రదర్శనలు చేపట్టిన హీలింగ్ ఫీల్డ్ ఫౌండేషన్

హైదారాబాద్, డిసెంబర్ 12, (వార్త వేదిక సూర్య): హీలింగ్ ఫీల్డ్స్ ఫౌండేషన్ అద్వర్యంలో .జి.ప ఉన్నత పాఠశాల సింగన్న గూడ లు పౌష్టిక ఆహారం పై ఎగ్జిబిషన్ ప్రదర్శన హీలింగ్ ఫీల్డ్స్ ఫౌండేషన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగన్న గూడ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు మన పరిసరాల లభ్యత లో లభించే ఆహార ఉత్పత్తుల ఆధారంగా పోషణ పైన ప్రదర్శన కెజిబివి ములుగు ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్య క్రమానికి ఉదయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోషణ న్యూట్రీషన్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ హీలింగ్ ఫీల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిరుపేదలకు ఉపయోగకరంగా ఉంటుంది అన్ని వర్గాల వారికి ఆరోగ్య సూత్రాలు బలవర్ధకమైన ఆహారం కోసం నైపుణ్యాన్ని పెంచుకునేలా శిక్షణలు ఇప్పించాలి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫౌండేషన్ సేవలు అభినందనీయం అన్నారు.
అదేవిధంగా విశిష్టాతిదిగా పద్మ మెడికల్ ఆఫీసరు సింగన్నగూడ హాజరైనారు. అనంతరం రహీం పాఠ శాల ప్రధానోపాధ్యాయులు వివిధ రకాల పోషక విలువలున్న ఆహార వంటకాలను రుచి ఆ విద్యార్థులు తయారి విధానం అండ్ పోషకవిలువలు తెలియ చేసినారు, విద్యార్థులు వేసిన ఫుడ్ పిరమిడ్ , సమతుల్య ఆహారం చార్టులు సులభంగా అర్థం అయ్యే విధముగా సుమారుగా 15 రకాల పోషక విలువలు వంటకాలు పోషకవిలువలు పెంచుకో నే చిట్కాలను వివరించారు.

అనంతరం మండల అధికారి మాట్లాడుతూ హీలింగ్ ఫీల్డ్స్ ఫౌండేషన్ వారు అందరి కి సులభంగా అర్థం అయ్యే విధము ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఇలాంటి మరిన్ని ఎగ్జిబిషన్లు కమ్యూనిటీ లో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీశైలం చింతల స్పందిస్తూ వీటి పైన ములుగు, మరుకు లకు మండల గ్రామలలో షి ఛాంపియన్స్ ఫీల్డ్ కో ఆర్డినేటర్లు తెలియ చేస్తున్నారని వివరించారు. ఈ ప్రదర్శనను సుమారుగా 300 మంది విద్యార్థినీ, విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో చందర్ నాయకు, జ్యోతి, వర్షిత, మౌనికలు పద్మ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నప్పటి నుంచే చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి

### - రాజేంద్రనగర్ మండల తహశీల్దార్ రాములు, మండల ఎంఈఓ శంకర్ రాథోడ్‌లు



గండిపేట్, (వార్త వేదిక సూర్య): చిన్నప్పటి నుంచే చదువుతో పాటు క్రీడలపై విద్యార్థులు దృష్టి సారిస్తే శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని రాజేంద్రనగర్ మండల తహశీల్దార్ రాములు, మండల ఎంఈఓ శంకర్ రాథోడ్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ మండల స్థాయిలో సీఎం ఛాంపియన్ షిప్ ఆటల పోటీలను శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశలో బాగా కష్టపడాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సీఎం చాంపియన్ షిప్ కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం గెలుపొందిన వారికి తహశీల్దార్ రాములు మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాలు రూపాదేవి, గవర్నమెంట్ హై స్కూల్ జీహెచ్ ఎం సుగుణ, జోనల్ ఇంచార్జి గంగ్యా నాయక్, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు సుదర్శన్, యూటీఎఫ్ అధ్యక్షులు యాదగిరి, ఎస్‌టీఎఫ్ అధ్యక్షులు జనార్దన్ చారి, పీడీ రంగారెడ్డి, జ్యోతి, బాలస్వామిరెడ్డి, ప్రైవేట్ పాఠశాలల పీఈటీలు దేవేందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తితిదే ఆధ్వర్యంలో జిల్లాస్థాయి

# భగవద్గీత కంఠస్థ పోటీలు

హైదారాబాద్, డిసెంబర్12, వార్త వేదిక సూర్య: శ్రీమద్ భగవద్గీత జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారు నిర్వహించిన గీతా కంఠస్థ పోటీల్లో బహుమతులు అందుకున్న చిన్నారులతో ఎస్ వి ఎన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ భగవద్గీతను ప్రతి రోజూ పఠించాలని తితిదే ధర్మాచార్య నరేంద్ర కృష్ణ పసుపులేటి అన్నారు.

సోమవారం హైదరాబాద్ లోని తితిదే కల్యాణ మండపంలో తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వ ర్యంలో జిల్లాస్థాయి కంఠస్థ పోటీలను నిర్వహించారు. సీనియర్ వర్గం 8, 9 తరగతి విభాగంలో శివ విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల కుత్బుల్లాపూర్ కి చెందిన, సాయి చరణ్ మొదటి బహుమతి, కళ్యాణ్ రామ్ మూడవ బహుమతి సాధించి నందుకు ప్రిన్సిపల్ వారిని అభినందించి ఇంకా ముందు కూడా అద్భుతమైన విజయాలు సాధించాలని వారిని ఆశీర్వదించడం జరిగింది. అతి సాధారణమైన విద్యార్థులతో సాధారణమైన ఫలితాలు సాధిస్తున్న పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయ బృందానికి, బహుమతులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్, టీటీడీ హిందూ ధర్మ




ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాథ్, టిటిడి ధార్మిక మండలి సభ్యులు టి సురేందర్ తదితరులు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# ఉచిత నిర్బంధ విద్యా హక్కుచట్టం అమలు పరచాలని తల్లుల సంఘం డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్12, వార్త వేదిక సూర్య: చంద్రాయన గుట్ట మండల పరిధిలోని ఎం.వి.ఫౌండేషన్ క్యాంపు లో తల్లుల సంఘం జిల్లా సమావేశం ఏర్పాటు చెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్యా హక్కుచట్టం వచ్చి 15 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చెయడంలొ ప్రభుత్వాలు విఫలం చెందాయి. ఇప్పుడు రాష్ట్రంలో నాణ్యత లేని భోజనం అందించడం వల్ల పిల్లలు ఫుడ్ పాయిజన్ బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారు.

అదేవిధంగా దేశంలోనే మన రాష్ట్రం విద్యలో చివరి స్థానంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్య సామార్ధ్యాలను మెరుగు పరచడానికి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కానీ ఉపాధ్యాయులను సర్వేకు పంపడం వల్ల పిల్లలను నాణ్యమైన విద్యకు దూరం చెయడమే కదా! మరియు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయాలంటే పిల్లల తల్లిదండ్రులను మాత్రమే పాఠశాల విద్య కమిటీ ఛైర్మన్లు గా నియమించాలని డిమాండ్ చేశారు.

ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాలసీల పైన ఉన్న శ్రద్ద విద్యాపాలసీ పైన కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ సమస్యలకు పరిష్కారం కావాలంటే తక్షణమే ఉచిత నిర్బంధం విద్యా హక్కు చట్టం అమలు పరిచి పిల్లల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎ వి ఎం స్వామి తల్లుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్త సాయిలక్ష్మీ, లావన్య, రాద, పుష్ప, వసంత, కవిత, రుబిన బేగం, రభియ, గుడియాబాయి, వివిధ మండల ఇంచార్జులు , ఆర్గనైజర్లు మెదలగు వారు పాల్గొన్నారు.




## మెడికల్, నర్సింగ్ కాలేజీలకు

# 30 ఎకరాలు భూ సేకరణ కేఎల్ఆర్

### పార్టీలు, కుల, మతాలకు అతీతంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు

మహేశ్వరం (వార్త వేదిక సూర్య): మహేశ్వరం మండల కేంద్రంలోని చౌరస్తాలో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా అలాగే మెడికల్, నర్సింగ్ కాలేజీలకు 30 ఎకరాల భూసేక రణ మహేశ్వరం చౌరస్తాలో పార్టీలకు అతీతంగా జాతీయోద్యమ, సంఘ సంస్కర్తల నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు.కుల, మతాలకు అతీతంగా మహానీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని కేఎల్ఆర్, కాంగ్రెస్ సహా విపక్ష నాయకులకు సూచించారు.ఏ వర్గం అసంతృప్తి





చెందొద్దు, వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చౌరస్తా రింగ్ లోపల విగ్రహాలను నిలపాలన్నారు,కిచ్చెన్నగారు.మెడికల్, నర్సింగ్ కాలేజీలకు 30ఎకరాలుమహేశ్వరం పట్టణంలో క్షేత్ర పర్యటన చేసి పలు సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీలకు మహేశ్వరం మండలంలో 30 ఎకరాల స్థలం సేకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజీ 25 ఎకరాలు, నర్సింగ్ కాలేజీ 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయటం వల్ల రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునాతన వైద్య సదుపాయాలు కల్పించవచ్చని లక్ష్మారెడ్డి, చెప్పారు. వైద్య సేవల కోసం కే ఎల్ ఆర్ ట్రస్ట్ ఎంత ఖర్చైనా భరిస్తుందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో . ఒత్తులు రఘుపతి , కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఇబ్రాయిల్,బంగారుగళ్ల లాజర్,ఆవుల యాదయ్య, నడికుల శివ,రాజు నాయక్, ఏనుగు జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చాత్తాద శ్రీవైష్ణవ కళ్యాణమస్తు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### శ్రీవెంకటేశ్వర చాత్తాద శ్రీవైష్ణవ సేవాసమితి

హైదారాబాద్, డిసెంబర్12, (వార్త వేదిక సూర్య): ముచ్చటగా మూడోసారి పవిత్ర వివాహ బంధానికి వారధిగా శ్రీ వేంకటేశ్వర కళ్యాణ వేదిక ద్వారా ఈ నెల 26 గురువారం ఉదయం 9 గంటల నుండి బాబు జగ్జీవన్ రాం భవన్ నందు నిర్వహించు కోనున్న ఉచిత వివాహ పరిచయ వేదికకు మధ్యన వ్యవధి కేవలం రెండు వారాలు మాత్రమే ఉంది కావున భగవద్ బంధువులంతా మీ ఆత్మీయ అవివా హిత యువతీయువకుల తల్లిదండ్రులను ప్రోత్స హించి ఆత్మీయులతో అధిక సంఖ్యలో పాల్గొని మనమంతా సమిష్టిగా ప్రతిష్టాత్మకంగా ఉచిత వివాహ పరిచయ వేదిక ప్రాంగణంలో సందడి చేయడమే కాక అవివాహితుల నిరీక్షణకు తెరతీస్తూ ప్రత్యక్షంగా వారి వారి జీవితభాగస్వామిని ఎంపిక చేసుకుని జీవితంలో చారిత్రక నేపథ్యం సంతరించు కున్న వైవాహిక జీవనయానానికి పూలబాటలు పరుద్దాం. కావున భగవద్ బంధువులంతా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విజయ వంతం చేయాలని వినయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తూంది అని శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.







# దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మగౌరవ భవన శంకుస్థాపనకు తరలిరావాలి

### - బీజేఎంసీ కురుమ సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్ కురుమ

గండిపేట్, (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కోకాపేట్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్న దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మగౌరవ భవనానికి కురుమ సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కురుమ సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్ కురుమ అన్నారు. ఈ మేరకు గురువారం బండ్లగూడ సంధ్యా నగర్ లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోకాపేట్ లో ఈ నెల 14 వ తేదీన దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కురుమలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఇతర ప్రతినిధులు కురుమ సంఘం రాష్ట్ర, జిల్లాల, మండలాల నాయకులు హాజరవుతున్నట్లు వివరిచారు. ప్రతి గడప నుంచి కులస్తులు కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు అనంతరాజు లక్ష్మణ్, మనోహర్, మల్లేష్, పి రమేష్, ఆంజనేయులు, విజయ్, కృష్ణయ్య, మల్లేశం, సత్యనారాయణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రేమావతిపేటలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప అభిషేకం, అలంకరణ ప్రత్యేక పూజ



కార్యక్రమాలను ఆయన పాల్గొని స్వామివారిని ఆశీస్సులు పొందారు. అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, సన్నిధానం స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

### - మాజీ మంత్రి గంగుల కమలాకర్

ఎల్‌బి నగర్, 12 డిసెంబర్, (వార్త వేదిక సూర్య): వినియోగదారులకు మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలను పొందాలని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం సరూర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ఆయన ప్రారం



భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వినియోగదారులకు సేవలందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్, నాయకులు ఆకుల అరవింద్, బంక్ యజమాని ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన జోనల్ కమిషనర్

గండిపేట్, (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్ లైన్‌లో నిక్షిప్తం చేసే ప్రక్రియను చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ పరిశీలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న ఈ డేటా ఎంట్రీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో వివరాలను సమగ్రంగా ఎలాంటి తప్పులు దొర్లకుండా నమోదు చేయాలన్నారు. ఈ మేరకు కావాల్సిన ఏర్పాట్లను, సదుపాయాలను సిబ్బందికి కల్పించామన్నారు.



# విద్యార్థులను శాస్త్రవేత్తలుగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే..

## - కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
ఉపాధ్యాయులు పాఠశాల నుంచి విద్యార్థులను బావి శాస్త్రవేత్తలుగా ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు

గురువారం రోజు విద్యా జ్యోతి ఉన్నత పాఠశాల, రాయగిరి లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లాస్థాయి ఇన్స్పైర్‌అవార్డు ప్రదర్శన -2023-24 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంత ఉపయోగ పడుతుంది అన్నారు. విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలంటే



ఉపాధ్యాయులు బోధించే బోధనలు వాస్తవిక దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని బోధించాలన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలను ప్రోత్సహించడం, వారు బాధ్యతయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం మన అందరి కర్తవ్యం అని అన్నారు.

విద్యార్థినీ, విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. ప్రదర్శించిన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

విద్యార్థినీ, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సృజనాత్మకత నైపుణ్యం ను పెంపొందించుకోవాలని అలాగే వినూత్నమైన ఆలోచనలతో ప్రతి ఒక్కరు అలోచించి తమ భావి జీవితానికి పునాదులు వేసుకోవాలని సూచించారు.

జిల్లా వైజ్ఞానిక సదస్సులో భాగస్వాములైన విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లా విద్యార్థులు ముందు ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# మృతుని కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి, డిసెంబర్ 12 వార్త వేదిక సూర్య:**
తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పత్తి దశరథ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన కుటుంబాన్ని తుర్కపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పసుల సత్యనారాయణ యాదవ్ లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ కోట జాన్సన్, టౌన్ ప్రధాన కార్యదర్శి కోట జహంగీర్, బండారు యాదగిరి, వడపర్తి సత్యనారాయణ, పత్తి కొండల్ ,పత్తి సుధాకర్, నాగభూషణ్ ,యాదగిరి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్‌పై దాడి చేసిన మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలి

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా డిమాండ్

**ఆత్మకూర్ (ఏం)డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
జర్నలిస్ట్ పై దాడి చేసిన సినీ నటుడు మంచు మోహన్ బాబు వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ విధి నిర్వాహణలో ఉన్న జర్నలిస్ట్‌పై దాడిచేయడం సరి కాదని, దాడిని ఖండిస్తున్నామని అన్నారు.

మీడియా స్వేచ్ఛకు ఎవరు భంగం కలిగించినా ఉపేక్షించరాదని అన్నారు. సినీ నటుడు మోహన్ బాబుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాక చర్యలు తీసుకోని



పక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఖాజా ఫసియుద్దిన్ , టీ జే యూ మండల అధ్యక్షులు గద్దం నాగరాజు , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభ్యత భీమా చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, డిసెంబర్ 12 (వార్తా వేదిక సూర్య):**
బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవల ప్రమాదాల బారినపడి మరణించిన రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రాస అశోక్ కుటుంబ



సభ్యులకు రూ.2 లక్షల బీమ చెక్కును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా కార్యకర్తల కుటుంబీకులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం ,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ ,నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్కే చాంద్, మందడి సాగర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు గర్దాస్ విక్రమ్ ,రవ్వ నరసింహ ,నాయకులు మంటి లింగస్వామి, రాస వెంకటేశ్వర్లు, గర్దాసు కరుణాకర్, పావుడాల వెంకటేశం ,నల్ల చంద్రయ్య, పావురాల నరసింహ ,కల్లెం స్వామి, కర్రె శ్రీను పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**తుర్కపల్లి డిసెంబర్ 12 (వార్త వేదిక సూర్య):**
యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సమిష్టిగా గత 16 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో భాగంగా బల్ల కాళిదాసు గురుస్వామి ,పెండెం శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో అయ్యప్ప స్వామి పల్లకి సేవను నిర్వహించి అనంతరం శ్రీ గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ ,అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి పడిని వెలిగించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మంగళహారతి ,ధూప, దీప నైవేద్య కార్యక్రమాలను నిర్వహించారు .అయ్యప్ప నామ స్మరణతో కాచారం గ్రామమంతా మారు మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .గ్రామంలో గ్రామస్తులందరూ సామూహికంగా నిర్వహించే పడిపూజతో గ్రామమంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవనాన్ని సాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గొట్టిపర్తి బాలరాజ్, సారాబు లక్ష్మణ్, రాగిరి శ్రీనివాస్, సత్యనారాయణ, అన్ రెడ్డి మల్లారెడ్డి, ఇప్పసోములు, కాయితి నర్సిరెడ్డి, బర్ల శ్రీశైలం, పుట్ట శ్రీనివాస్, బర్మసిద్దులు, కరక ప్రదీప్ రెడ్డి, బర్మ భరత్, నవీన్ ,సాయి, 10 మండలాల నుండి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రెండో రోజు కొనసాగిన డిఎస్పి రిలే నిరాహార దీక్షలు

**రామన్నపేట: డిసెంబర్ 12 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో ధర్మసమాజ్ పార్టీ ప్రతిపాదించిన 5 గ్యారంటీలు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 90% ప్రజలకు అందిం



చాలని ఈ ప్రభుత్వం వెంటనే అందించాలని విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్షలు రామన్నపేట మండలం కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు . రెండో రోజు కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్, MRPS జిల్లా నాయకులు ఈర్లపల్లి మల్లయ్య పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ , రామన్నపేట మండల అధ్యక్షులు బందెల అశోక్, ప్రధాన కార్యదర్శి జినుక గోవర్ధన్,ఉపాధ్యక్షులు మేడి మల్లేష్, స్వామి, నరేందర్, శ్రీరాములు పాల్గొన్నారు.





# ఇంటర్లో 75% ఉత్తీర్ణత సాధనకు కృషి చేయండి

## - కలెక్టర్ ఎం హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
ఇంటర్మీడియట్ లో 75 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య అధికారి మాట్లడుతూ టేలీ మనస్ గురించి వివరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ర్యాగింగ్, డ్రగ్స్ మీద అధ్యాపకులకు, ప్రిన్సిపాల్ కి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. యువత డ్రగ్స్ కు బానిస కాకుండా ఎలా అవగాహన కల్పించాలో కళాశాల ప్రిన్సిపల్ కు అవగాహన కల్పించారు. టెలి మానస్ ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండడానికి టెలిమానస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి మార్కులు వచ్చే విధంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. మొదటి, రెండవ సంవత్సరంలో చదువుతున్న అన్ని కోర్సుల విద్యార్థులకు టెస్ట్ ల ను నిర్వహించాలని, వాటిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల ప్రతిభను పర్యవేక్షించాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కళాశాలల అధ్యాపకులతో సమావేశాలను నిర్వహించారు. ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రిన్సిపల్ లకు అవగాహన కల్పించారు. హాస్టల్స్ చదివే పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్, జిల్లా ఇంటర్మీడియట్, నోడల్ అధికారి రమణి, బీ సీ సంక్షేమ అధికారి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల రాక కొరకై మరమ్మతులు

**ఆత్మకూర్(ఏం)డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో గోదావరి జలాలు మూటకొండూర్ మండలంలో నిండి చాడ ,కొండాపురం మీదుగా అతి త్వరలో మండల కేంద్రంలోని వీర్ల చెరువులోకి రావడం జరుగుతుంది గోదావరి జలాలు సులువుగా వీర్ల చెరువు లోకి రావడానికి రాయిపల్లి దగ్గర ఉన్న మోరీలకు (తలుపులకు ) అడ్డంగా ఉన్న రాళ్ళను, చెట్లను జేసీబీ సాయంతో మరమత్తూ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ ZPTC కొడిత్యాల నరేందర్




గుప్తా తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ నాయకులు ముద్దసాని సిద్దులు, కట్టేకొల హన్మంతు,బత్తిని ఉప్పలయ్య,తండ శ్రీశైలం,మామిడి మోహన్ రెడ్డి,ఎద్దు వెంకన్న, ఎలగంధుల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వే ప్రక్రియను గురువారం జిల్లాలో యాదగిరిగుట్ట మండలం మాసాపేట గ్రామం, యాదగిరిగుట్ట లోని మున్సిపాలిటీ లో ని ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించి, పరిశీలించారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు.

అలాగే కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా.. అని తదితర అంశాలను పరిశీలిస్తూ, యాప్ లో



వివరాలు నమోదు చేయించారు.

రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా?ఇప్పటివరకు ఎంత మంది వివరాలను సేకరించారు? అని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు.

ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను సేకరించి, ఆన్లైన్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారిని, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోవాలి

## - రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : రాజీ మార్గమే రాజా మార్గమని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన వరకు జగిగే జాతీయ మేగా లోక్ అదాలత్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పెట్టీ కేసులు (డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, మైనర్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలు జప్తు చేసిన కేసులు, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసులు మొదలైనవి) ఎక్కువ చలాన్లు పెండింగ్ ఉన్న కేసులను రాజి చేసుకోవాలని కోరారు. పై ట్రాఫిక్ పోలీసు సంబంధిత కేసులతో పాటు ఈ అదాలత్ లో పాత కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి పంపకాలు, భార్య భర్తల పంచాయితీలు, బ్యాంక్ రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు, కొట్లాటలు, రోడ్ ఆక్సిడెంట్స్ కేసులు, పేకాట, ఎక్సైజ్ కేసులు, దొంగతనం కేసులు కూడా సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కోసం రాజీ మార్గం ఉత్తమమైందన్నార. సమస్యలను సమస్యలుగా కాకుండా, పరిష్కారాల దిశగా ఆలోచన చేయాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం కోసం ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని ఆయన సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన తెలంగాణ రాష్ట్ర టీయూఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

మహేశ్వరం (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిల్లెలగూడ గ్రామానికి చెందిన రాసాల మల్లమ్మ, ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స చేయించుకున్నారు. ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన వీరు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయ నిధికి ఛైర్మన్ ద్వారా దరఖాస్తు చేసుకోగా విచారించిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 60,000/-



రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి, మౌనిక శ్రీశైలం, భాస్కర్ రెడ్డి, మీర్పేట్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, భాస్కర్, కుమార్, ప్రభాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.







# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప స్వామి మహా పడిపూజలు

చౌటుప్పల్, డిసెంబర్ 12 (వార్త వేదిక సూర్య):
అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప పదునెట్టంబడి మహా పడిపూజను దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురు స్వామి - కరుణశ్రీ రెడ్డి కుమార్తెలు సాత్వికరెడ్డి, శ్రీజారెడ్డి లు బుధవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. అదేవిధంగా కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, ఆయన కుమారుడు రాంరెడ్డిల స్వగృహంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు.

ఈ మహా పడిపూజలను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి కరకమలములచేత నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి పదునెట్టాంబడి పూజ నిర్వహిస్తే భక్తులు తెలిసి తెలియక చేసిన తప్పు ఒప్పులను నుండి మానవుడు ఆ స్వామి దయతో విముక్తి పొందుతారు. ఆ తర్వాత దైవ మార్గంలో నడుస్తూ ప్రజల పట్ల, ప్రతి జీవిపట్ల ప్రేమానురాగాలు అందిస్తూ మళ్లీ తప్పులు చేయకుండా జీవనం గడపాలని కోరారు. మహా పడిపూజ చేసిన దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్పస్వామి నామం శరణమయ్యప్ప అని నామస్మరణ చేస్తూ



ఉంటే మన శరీరంలో అదో మధురానుభూతి కలుగుతుందన్నారు. ప్రతి అయ్యప్ప భక్తుడు మాల వేసుకున్న సమయంలో చెడు వ్యసనాలు వదిలిపెట్టి ఎలా దీక్ష చేస్తామో మాల విసర్జన చేసిన తర్వాత కూడా అలాగే స్వామివారి నామం స్మరించుకుంటూ మాల వేసుకున్న తరువాత అయ్యప్ప భక్తులకు వారి ప్రవర్తనలో ఇంత మార్పు వస్తుందా అనే విధంగా మనం నడుచుకోవాలని, మనల్ని చూసి పదిమంది మన మార్గంలో నడిచే విధంగా మనం ఉండాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, 18 వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు పబ్బు రాజు గౌడ్, దోనూరు జయపాల్ రెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, గురుస్వాములు తుర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము గౌడ్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్ గౌడ్, ఉప్మాగుల నాగరాజుగౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులు క్రీడలలో తమ సత్తాను చాటాలి

## - సీఎం కప్ -2024 మండల స్థాయి క్రీడలు ప్రారంభం

## - మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్, డిసెంబర్ 12 (వార్త వేదిక సూర్య): విద్యార్థులు క్రీడా పోటీలలో తమ సత్తాను చాటాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పిలుపునిచ్చారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడిపల్లిలోని డా. ముస్కు మధుసూదన్ రెడ్డి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సీఎం "కప్ -2024 మండల స్థాయి క్రీడోత్సవాలను చైర్మన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మంచి నైపుణ్యతతో పాటు ఆరోగ్యం కుదుటపడనికి క్రీడోత్సవాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు క్రీడోత్సవాలలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కప్పు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని మున్సిపల్, మండల పరిధిలోని విద్యార్థులు అందరూ మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో గెలుపొంది మీ సత్తా చాటాలన్నారు. విద్యార్థులకు భోజన సౌకర్యం, జిల్లా స్థాయిలోకి వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించినట్లుగా చైర్మన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహా రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మండల విద్యాధికారి గురువారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ బండమీద మల్లేష్, ఆలె నాగరాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

చౌటుప్పల్ మండలం: డిసెంబర్ 12, (వార్త వేదిక సూర్య) : యాదాద్రి భువనగిరి జిల్లా లో చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో కంచరకుంట్ల కాలనీలో వెంకట్ రెడ్డి గురుస్వామి మరియు వారి కుమారుడు కంచరకుంట్ల రామిరెడ్డి స్వామి వారి స్వగృహంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకము సహస్రనామ స్తోత్రం అయ్యప్ప స్వామి అష్టోత్తరము నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వేలాదిమంది అయ్యప్ప భక్తులు భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో గురు స్వాములు తూర్పాటి శంకర్ గురు స్వామి కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, నామిరెడ్డి ధర్మారెడ్డి స్వామి, మరియు చౌటుప్పల పట్టణ గురు స్వాములు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనా రెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, బోయ దేవేందర్, ముగుదాల రమేష్ గౌడ్, గూడూరు జయపాల్ రెడ్డి, పెద్ద గౌని రమేష్ గౌడ్, చౌటుప్పల్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గురుస్వామి బొబ్బిళ్ళమురళి మాట్లాడుతూ. అయ్యప్ప భక్తులందరూ ఈ యొక్క దీక్ష కాలంలో గురు స్వాములు చెప్పిన విధంగా దీక్షా నియమాలు పాటించి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవాలని గురుస్వామి దారిలో నడిచి క్రమశిక్షణతో కూడిన భక్తులుగా మేలుగాలని కోరారు.





# ఆశా వర్కర్లను అడ్డం పెట్టుకొని దిగజారుడు రాజకీయాలు

## యువ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంపాల సోమన్న

యాదగిరిగుట్ట వార్తవేదిక సూర్య డిసెంబర్ 12 : గురువారం గత పదేళ్ళ పాలనలో ఆశా వర్కర్ల వేతనాల పెంపు పై ఎన్నిసార్లు నిరసనలు, ధర్నాలు చేసిన పట్టించుకోని వాళ్లు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఇది వారి ద్వంద వైఖరి కీ నిదర్శనమన్నారు. అలాగే 2015 లో 106 రోజులు వేతనాలు పెంచాలని ధర్నా చేసిన ఆశా వర్కర్లను గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని, నాలుగు సంవత్సరాలలో ఆశా వర్కర్లు సమ్మెలు, ధర్నా లు చేశారని అప్పుడు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించలేని వాళ్లు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఆశా వర్కర్లు సంయమనంతో వ్యవహరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం ఆశా వర్కర్ల స్వేచ్ఛను గౌరవిస్తుందని, రాజకీయ ప్రేరేపిత ధర్నా, నిరసనలు తెలిపే వారి ఉచ్చులో పడొద్దని సూచిం చారు. అంతేగాక శాంతి భద్రతలకు భంగం కలిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఆశావర్కర్లను అడ్డం పెట్టుకొని



ప్రతిపక్షం రాజకీయం చేస్తోందని అన్నారు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని చాటేలా తాము విజయోత్సవాలు నిర్వహిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు తట్టుకోలేకపోతున్నాయన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఆశా వర్కర్లను రెచ్చగొట్టారని ఆరోపించారు. గత పదేళ్లలో ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎన్నిసార్లు నిరసనలు, ధర్నాలు చేసినా పట్టించుకోని బీఆర్ఎస్.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందన్నారు.






## కేతవత్ రవీందర్‌నీ పరామర్శించిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ డిసెంబర్ 12 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం లోని నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కేతవత్ రవీందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. రవీందర్ ని గురువారం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ పంబల అంజయ్య, బోడ్డుపల్లి కృష్ణ,కుంభం టిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షులు కుంభం నరేష్, అఫోజ్,తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ డిసెంబర్ 12 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని PPR పంక్షన్ హాల్‌లో సాయిరమ్య పంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలలో నల్లగొండ జిల్లా




బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సుగూరి కల్లమ్మ మృతి బాధాకరం

### నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ డిసెంబర్ 12 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన సుగూరి కల్లమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్



రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం చిత్రియల గ్రామంలో కల్లమ్మ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కల్లమ్మకుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బొయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ,వెంకటయ్య గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ,అఫోజ్,వెంకటయ్య,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ నాయక్

**దేవరకొండ డిసెంబర్ 12 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగుమ్మ మండలనికి చెందిన సాయి యాదవ్ వివాహ కార్యక్రమంలో దేవరకొండ పట్టణము సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరు లను బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ నాయక్ పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.







# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ డిసెంబర్ 12 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిల రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు సత్యనారాయణ,నీల పాండరయ్య,గాజుల రాజేష్, చిదేళ్ల వెంకటేశ్వర్లు,లక్కమరపు మల్లయ్య, తిప్పర్తి రుక్కమ్మ రెడ్డి,నీల బుచ్చయ్య,బొడ్డుపల్లి కృష్ణ,ఆఫ్రోజ్,బాబా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దేవరకొండలో కొనసాగుతునకన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

### తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గం మాజీ ఇంచార్జి వసుకుల కృష్ణయ్య

**దేవరకొండ డిసెంబర్ 12 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని నెరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం అందులో భాగంగా తిమ్మాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ట్రాక్టర్‌ని ప్రచారం రథంగా ఉపయోగిస్తూ కార్యక్రమం చేపట్టడం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గడపగడపకు తిరుగుతూ సభ్యత్వం చేపిస్తూ ఉన్నారు, ఆయన మాట్లాడుతూ



రూ 100 తో సభ్యత్వం పొందితే రెండేళ్ల పాటు రూ 5 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని పేర్కొన్నారు.

అలాగే రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేత దిశగా పయనిస్తుందని త్వరలో తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అని అన్నారు సభ్యత నమోదులో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులల పని చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నెరెడుగొమ్ము మండల సీనియర్ నాయకులు బోడా దనయ్య, పీ. ఏ.పల్లి మండల మాజీ అధ్యక్షుడు సీత సీతారాముల యాదవ్,టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు వస్కాల రాజేష్, బోడ రాకేష్, మరియమ్మ నితిన్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలా రవికుమార్ జన్మదిన వేడుకలు

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ డిసెంబర్ 12 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలా రవికుమార్ జన్మదిన వేడుకలను దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు సత్యనారాయణ, నీల పాండరయ్య,గాజుల రాజేష్, చిదేళ్ల వెంకటేశ్వర్లు, లక్కమరపు మల్లయ్య, తిప్పర్తి రుక్కమ్మ రెడ్డి,నీల బుచ్చయ్య, ముత్యాల రవి,బొడ్డుపల్లి కృష్ణ,ఆఫ్రోజ్,బాబా, గుండాల వెంకట్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిపిఐ వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నరసింహారెడ్డి

**దేవరకొండ డిసెంబర్ 12 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** డిసెంబర్ 30 న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్ జి కాలేజీ గ్రౌండ్ లో జరిగే సీపీఐ 100 వసంతాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చెన్నారం లో సీపీఐ గ్రామ శాఖ సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి అడుపుల సత్యనారాయణ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామన సీపీఐ సభ్యత్వాల నమోదును ముమ్మరం చేయాలన్నారు. ప్రభుత్వం త్వరతగతిన ఎస్ ఎల్ బి సి, పెండ్లిపాకుల ప్రాజెక్ట్ , కిష్టరాయినిపల్లి ప్రాజెక్ట్ పనులను చేపట్టాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో



పారదర్శకత పాటించి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మోడీ ప్రభుత్వం కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్ లను 4 కుదించి కార్మికుల స్వేచ్ఛను హరించిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. మోడీ కి అదాని పై ఉన్న ప్రేమ నిరుపేదలపై లేదన్నారు.డిసెంబర్ 30న జరిగే బహిరంగ సభకు సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,మండల కౌన్సిల్ మెంబర్ కల్లు చరణ్ రెడ్డి, వీరస్వామి ,ఇద్దయ్య, పరిపూర్ణ చారి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







### కనుల పండుగగా శ్రీ సీతారామాంజనేయ స్వామి

# ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవం

### - ముఖ్య అతిథులుగా టీటీడీ సంస్థ వేద పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షిత్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి,(వార్త వేదిక సూర్య):** శ్రీ సీతారామాంజనేయ స్వామి ఖిలా దేవాలయ ప్రారంభోత్సవం,21 ఫీట్ల ఆంజనేయ ద్వజ,బలిపీఠ ప్రతిష్టాపన మహోత్సవాన్ని టీటీడీ సంస్థ వేద పండితులు శ్రీ అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షిత్రావధాని వారి అర్చక బృందం వారి చే నిర్వహించారు. కనుల పండుగగా జరిగిన ప్రతిష్టాపన కార్యక్రమానికి వందలాది మంది భక్తులు హాజరై ఆలయ పున ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కనులు పండుగగా చూసి పునీతులయ్యారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, కార్య నిర్వహణ అధికారి జి నరేందర్ రెడ్డి, పునర్నిర్మాణ కమిటీ సభ్యులు దొంత లక్ష్మణ్, తాడూరి చంద్రయ్య, తాడెం రాజశేఖర్, తాడూరి కిష్టయ్య, ఊట్కూరి భాస్కర్, తాడూరి బిక్షపతి, నరాల శంకర్ తాడూరి మల్లేష్, నరాల ఎట్టయ్య, పచ్చలోడియ మనీష్ చంద్, బుడుమ సంతోష్, చినగారి బలరాం ,నరాల జంగయ్య ,వల్లపాటి రామాంజనేయులు భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు పాల్గొన్నారుద.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా రెండు లెగ్ స్పిన్ డెలివరీ

జస్ప్రీత్ బుమ్రా కొత్త ఆవిష్కరణతో ఆస్ట్రేలియా తలపడే మూడో టెస్ట్‌కు ముందు అందరి దృష్టిని ఆకర్షించాడు. బ్రిస్బేన్‌లో శనివారం ప్రారంభం కానున్న మూడో టెస్ట్ మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా రెండు లెగ్ స్పిన్ డెలివరీలను బౌలింగ్ చేస్తూ తన బౌలింగ్ శైలిలో కొత్త మలుపును చూపించాడు. జర్నలిస్ట్ భరత్ సుందరేశన్ %శ% (మాజీ ట్విట్టర్)లో పోస్ట్ చేసిన వీడియోలో, బుమ్రా తన సాధారణ ఫాస్ట్ బౌలింగ్‌కు పక్కన, చిన్న రన్-అప్‌తో లెగ్ స్పిన్ బౌలింగ్ చేశాడు. ఇదిలా ఉండగా, రెండో టెస్టులో కొంత ఇబ్బంది పడిన తరువాత, బుమ్రా తన ఫిట్‌నెస్‌పై సందేహాలను తొలగిస్తూ, రాహుల్, యశస్వి జైస్వాల్‌లతో ప్రాక్టీస్ సమయంలో గొప్ప బౌలింగ్ ప్రదర్శన ఇచ్చాడు. ఇది అతని పూర్తి ఫిట్‌నెస్‌ను, మూడో టెస్టులో అతను కీలకంగా ఉండగల సామర్థ్యాన్ని చూపింది. ఆడిలైడ్ పింక్-బాల్ టెస్టులో భారత్ బ్యాటింగ్ విఫలమైన తర్వాత, జట్టు మూడో టెస్టులో విజయంతో సిరీస్ ఆధిపత్యాన్ని అందుకోవాలని కోరుకుంటోంది.
అంతేకాకుండా, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హేడెన్ ప్రత్యేకించి బ్రిస్బేన్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత బ్యాటర్‌లకు సమయానికి తగ్గట్టు బాగా బ్యాటింగ్ చేయాలని సూచించాడు.



## షమి పునరాగమనంపై అనిశ్చితి

భారత క్రికెట్ జట్టుకు ఒక ముఖ్యమైన సమస్యగా మహ్మద్ షమీ ఫిట్‌నెస్ నిలుస్తోంది. అతని మోకాలి వాపు సమస్యలు, ఫిట్‌నెస్ ఆందోళనల కారణంగా అతన్ని త్వరగా ఆస్ట్రేలియాకు పంపడం కష్టంగా మారింది. రోహిత్ శర్మ కూడా 100% ఫిట్‌నెస్ హామీ లేకుండా షమిని జట్టులోకి తీసుకోలేనని వెల్లడించారు. అయినప్పటికీ, అతని పునరాగమనంపై నిర్ణయం తీసుకోవడం ఇంకా అనిశ్చితంగా ఉంది. 2024లో భారత క్రికెట్ జట్టుకు ఎదురయ్యే అనేక సమస్యల్లో మహ్మద్ షమీ ఫిట్‌నెస్ ఒకటి. భారత జట్టులో పేస్ బౌలింగ్ బలోపేతం అవసరం కావడంతో, షమీ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్నారు. అయితే, ప్రస్తుతం అతని మోకాలి సమస్యలు, ఫిట్‌నెస్ ఆందోళనల కారణంగా అతన్ని త్వరగా ఆస్ట్రేలియాకు పంపడం కుదరట్లేదు.
రోహిత్ శర్మ, షమీ గురించి మాట్లాడుతూ, అతనిపై 100% ఫిట్‌నెస్ హామీ ఇచ్చే వరకు జట్టులోకి తీసుకోడానికి ఇష్టపడం లేదని పేర్కొన్నాడు. షమీ పై ఒత్తిడి లేకుండా, మునుపటి ఆట తర్వాత అతను ఎలా తిరిగి పుంజుకుంటాడో, నిపుణులు అతనిని పర్యవేక్షిస్తున్నారని కూడా చెప్పారు. రోహిత్ గమనించినట్లుగా, షమీకి 100% ఫిట్‌నెస్ సాధించాక మాత్రమే జట్టులో చేరే అవకాశం ఉంటుంది.
షమీ ప్రస్తుతం బెంగాల్ జట్టు తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడుతున్నాడు, కానీ ఆయన మోకాలి వాపు సమస్యలు కొనసాగుతున్నాయి. షమీ, ఐపీఎల్, రంజీ ట్రోఫీ వంటి పోటీ క్రికెట్‌లో తన నైపుణ్యాలను పునఃప్రదర్శించడానికి ప్రయత్నించినప్పటికీ, మోకాలి సమస్యలు అతని పరిమితులను పెంచుతున్నాయి. ఈ సమస్యల కారణంగా, అతని పునరాగమనంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం ఇంకా అనిశ్చితంగా ఉంది. భారత జట్టు ఇప్పటికే నూతనంగా జట్టులోకి వస్తున్న బౌలర్లతో మ్యాచ్ లు ఆడుతోంది. అయితే షమీ తిరిగి ఫిట్‌నెస్ సాధిస్తే, అతన్ని జట్టులో సమలిసే అవకాశాలు ఉండవచ్చు. కానీ ఈ సమయంలో, అతని స్థితి పునరాలోచన అవసరం.



## హ్యారీ బ్రూక్ అత్యుత్తమ ప్లేయర్

### బ్రూక్ అన్ని ఫార్మాట్లలోనూ అదరగొట్టగలడు
### ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్

దశాబ్దానికిపైగా సత్తాచాటిన విరాట్ కోహ్లి, కేన్ విలియమ్సన్, జో రూట్, స్టీవ్ స్మిత్‌లను క్రికెట్ ప్రపంచం ఫ్యాబ్-4గా పిలుస్తుంటుంది. అత్యుత్తమ క్రికెటర్ అనే ప్రశ్నకు ఈ నలుగురిలో ఒక్కరి పేరే అత్యధికంగా జవాబుగా వినిపిస్తుంటుంది. అంతటి రీతిలో క్రికెట్ క్షేత్రంలో ఈ యోధులు సత్తాచాటారు. అయితే ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ అత్యుత్తమ క్రికెటర్ అంటూ కుర్రాడు పేరు చెప్పాడు. ప్రస్తుతం టెస్టుల్లో అత్యుత్తమ క్రికెటర్ ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అని పాంటింగ్ పేర్కొన్నాడు. ఫ్యాబ్-4 కాకుండా తొలిసారి కొత్త పేరు తెరపైకి వచ్చింది. 25 ఏళ్ల ఇటీవల బ్రూక్ ఇటీవల టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. జులై నుంచి టెస్టుల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్న జో రూట్‌ను అధిగమించి ఒక్క పాయింట్ ఆధిక్యంతో బ్రూక్ అగ్రస్థానానికి చేరాడు. "ప్రస్తుత టెస్టు బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ అత్యుత్తమ ప్లేయర్‌గా భావిస్తున్నా. అతను చక్కని ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. సొంతగడ్డతో పాటు విదేశాల్లో గొప్ప ప్రదర్శన చేస్తున్నాడు. అతను సాధించిన ఎనిమిది-తొమ్మిది సెంచరీల్లో విదేశాల్లో ఏడు శతకాలు విదేశాల్లోనే బాదడం విశేషం. అతను పరుగులు సాధించే విధానం, క్లాస్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాను. జనరేషనల్ ప్లేయర్ అయిన అతన్ని గత ఐపీఎల్ వేలంలో దక్కించుకున్నాను. ప్రస్తుత టెస్టు ఫార్మాట్‌లో సత్తాచాటుతున్న బ్రూక్ అన్ని ఫార్మాట్లలోనూ అదరగొట్టగలడు" అని రికీ పాంటింగ్ అన్నాడు. గత కొంతకాలంగా అద్భుత ఫామ్ కొనసాగిస్తున్న హ్యారీ బ్రూక్ శతకాలు సాధిస్తున్నాడు. 23 టెస్టులు ఆడిన బ్రూక్ 61.62 సగటుతో 2280 పరుగులు చేశాడు. ఎనిమిది సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఓ డబుల్ సెంచరీ కూడా బాదాడు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ల నుంచి బ్రూక్ ప్రశంసలు అందుకుంటున్నాడు. గత ఐపీఎల్ వేలంలో బ్రూక్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. అప్పటి ఢిల్లీ కోచ్‌గా పాంటింగ్ ఉన్న సంగతి తెలిసిందే.

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025 రద్దు చేయండి!

### పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ సంచలన వ్యాఖ్యలు






2025 ఛాంపియన్స్ ట్రోఫీ పై పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్‌లో చర్చనీయాంశ మయ్యాయి. అతను ఈ టోర్నమెంట్ జరగకూడదని వ్యాఖ్యానించడమే కాకుండా, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు(ముందుగానే ఈ నిర్ణయాన్ని సూచించాడు. లతీఫ్ మాట్లాడుతూ, భారత జట్టు మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్‌కు రావడానికి నిరాకరిస్తున్న భయంకరమైన అవకాశం లేదు అని, బీసీసీఐ చర్యకు ఎదురుగా, పిసిబి ముందుగానే ఛాంపియన్స్ ట్రోఫీని రద్దు చేయాలనే నిర్ణయం తీసుకోవాలి అని సూచించారు. గతంలో క్రికెట్‌లోనూ, ఇతర రంగాల్లోనూ పాకిస్థాన్ బలిపశువుగా మారిందని అన్నారు. భారతదేశానికి భిన్నమైన నిర్ణయం తీసుకుంటే, పాకిస్థాన్ తన గౌరవాన్ని నిలుపుకుంటుందని లతీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి ఈ టోర్నమెంట్ పాకిస్థాన్‌లో నిర్వహించాల్సి ఉంది, అయితే భద్రతా కారణాలను ప్రస్తావిస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి తమ జట్టును పాకిస్తాన్‌కు పంపించడాన్ని తిరస్కరించింది. ఐసిసి హైబ్రిడ్ మోడల్‌ని ప్రతిపాదిస్తూ, భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడాలని సూచించింది, మిగిలిన టోర్నమెంట్ పాకిస్థాన్‌లో జరుగుతుంది. ఐసిసి, బీసీసీఐకి అనుకూలంగా వ్యవహరించడం వల్లే పాకిస్థాన్ నష్టపోతుందని లతీఫ్ భావించాడు. ఒకసారి పిసిబి ఘాటైన నిర్ణయం తీసుకుంటే, అది క్రికెట్ సమాజానికి బలమైన సంకేతంగా నిలుస్తుంది అని, భవిష్యత్తులో మరింత గౌరవాన్ని తీసుకొస్తుంది అని లతీఫ్ అన్నారు. అయితే ఈరోజున ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ గురించి ఒక నిర్ణయం తీసుకోనుంది. పిసిబి హైబ్రిడ్ మోడల్‌కి ఇప్పటికే అంగీకరించింది, భవిష్యత్‌లో అటువంటి మోడల్స్‌కు సంబంధించి స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతోంది. ఈ మొత్తం పరిణామం క్రికెట్ ప్రపంచంలో పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న రాజకీయ విభేదాలపై కొత్త చర్చను తెరపైకి తెచ్చింది. రషీద్ లతీఫ్ వ్యాఖ్యలు, ఈ టోర్నమెంట్‌పై ముందస్తు నిర్ణయం తీసుకోవడం అవసరం అన్నదాని మీద గట్టి దృష్టిని ఆకర్షించింది.



## ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించి 295 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. దాంతో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే గబ్బా వేదికగా జరిగే మూడో టెస్ట్ ఇరు జట్లకు కీలకమైంది. ఈ సిరీస్‌పై పట్టు బిగించాలంటే ఈ మ్యాచ్ గెలవడం టీమిండియాకు అత్యవసరం. ఈ క్రమంలోనే మూడో టెస్ట్ గెలవడానికి కావాల్సిన వ్యూహాలను టీమిండియా మేనేజ్‌మెంట్ రెడీ చేస్తోంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓపెనర్‌గానే ఆడించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ.. రెండో టెస్ట్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. కానీ ఓపెనర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో రోహిత్‌ను మిడిలార్డ్‌లో ఆడించారు. కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు రాహుల్ సైతం ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. దాంతో రోహిత్ శర్మను ఓపెనర్‌గానే కొనసాగించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గురువారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చూస్తే ఈ విషయం అర్థమైంది. ఈ నెట్ సెషన్‌లో రోహిత్ కొత్త బంతితోనే ప్రాక్టీస్ చేశాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో కొత్త బంతిని ఎదుర్కొన్నాడు. ఇన్ స్వింగ్, ఔట్ స్వింగ్‌తో పాటు బౌన్సర్లను ప్రాక్టీస్ చేశాడు. స్టంప్ లైన్ డెలివరీలను కూడా ఆడాడు. ప్రస్తుతం రోహిత్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత 12 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ రెండు సార్లు మాత్రమే 20 ప్లస్ రన్స్ చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉండగా.. 8 సింగిల్ డిజిట్ స్కోర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ఆడితే.. రాహుల్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు.

# విజయ సేతుపతి, వెట్రీమారన్‌ల 'విడుదల-2' : నిర్మాత చింతపల్లి రామారావు



విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల -1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధిం చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల-2'. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాత , శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు.

ఈ చిత్రం తెలుగు ట్రైలర్‌ను కథానాయకుడు విజయ్ సేతుపతి ఇటీవల చెన్నయ్‌లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా బుధవారం ఈ చిత్రం విశేషాలను తెలియజేయడానికి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు నిర్మాత. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ " ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రయిలర్‌తో పాటు పాటల్లో కూడా మంచి టెంపో ఉంది.

ఈ చిత్ర కథాంశాన్ని చెప్పాలంటే.. " పరిపాలకుల అహంకారా నికి అణచివేయబడిన సామాన్యుల నుంచి ఉద్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవ గాథే 'విడుదల-2'. ఈ చిత్రం తమిళ చిత్రం కాదు. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. ఈ చిత్రంలో పెరుమాళ్ పాత్రకు సేతుపతి నూటికి నూరు శాతం సరిపోయాడు. నక్సలైట్ పాత్రలో విజయ్ సేతుపతి నటన, పాత్రలోని ఎమోషన్ ఆయన పండించిన విధానం అద్భుతం. నటుడిగా విజయ్ సేతుపతి ప్రేక్షకుల్లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. ఈ చిత్రం ఆయన పేరు మరింత పెరుగుతుంది. ఏడు సార్లు నేషనల్ అవార్డు అందుకున్న వెట్రీమారన్ దర్శకత్వ ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.



# సితార కాంపౌండ్‌లో రవితేజ కూతురు

సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వాలంటే టాలెంట్ మాత్రమే కాదు, అనుభవం కూడా అవసరం. ప్రత్యేకించి, స్టార్ వారసులు తమ సొంత శైలిని రూపొందించుకోవాలంటే ముందుగా క్రాఫ్ట్ పై అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో రవితేజ కూతురు మోక్షధ సైతం తన సినీ ప్రస్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు సిద్ధమవుతోంది. ఆమె నటనకు బదులుగా దర్శకత్వ శాఖపై ఆసక్తి చూపుతూ, ప్రస్తుతం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో ఉన్న ఓ సినిమాలో సహాయ దర్శకురాలిగా పని చేస్తోందట. మోక్షధ ఈ దిశగా వేస్తున్న అడుగులు పరిశ్రమలో అందరిని ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో, కొత్త తరానికి చెందిన వారసులు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తూ తమకు అవసరమైన అనుభవాన్ని సంపాదించుకుంటున్నారు. ఇదే తరహాలో మోక్షధ కూడా పని చేస్తుండటంతో, ఆమెలోని ఆర్టిస్టిక్ సైడ్ మరింత బయటపడుతుందని భావిస్తున్నారు. నటనలో కాకుండా, తెర వెనుక ఓ విజయవంతమైన డైరెక్టర్‌గా ఎదగాలనే ఆమె ఆలోచన ప్రత్యేకం. ఇక రవితేజ తన పిల్లలకు నేర్పిన గుణం స్పష్టంగా కనిపిస్తోంది. టాలీవుడ్ స్టార్ పిల్లలలో ఎక్కువగా విదేశాల్లో కోర్సులు చేసి వచ్చి డైరెక్షన్‌లో అడుగుపెడుతున్న పరిస్థితి ఉంది. కానీ రవితేజ పిల్లలు ఇండస్ట్రీలోనే మెళకువలు నేర్చుకుంటూ, నేరుగా అనుభవం పొందుతున్నారు. మోక్షధకు ఇది కేవలం డైరెక్షన్ మాత్రమే కాదు, సినిమాకు సంబంధించిన అన్ని క్రాఫ్ట్స్‌పై అవగాహన పెంచుకునే అవకాశం. ఇక ఆమె సోదరుడు మహాధన్ కూడా ఈ దిశలో ముందుకు సాగుతున్నట్లు సమాచారం. మహాధన్ నటనతో పాటు డైరెక్షన్‌లో కూడా శిక్షణ తీసుకుంటున్నాడట. రాజా ది గ్రేట్‌లో చిన్నప్పటి రబితేజగా మహాధన్ నటించిన విషయం తెలిసిందే. ఇక టాలీవుడ్‌లో ఇప్పటికే చాలామంది యువ నటులు డైరెక్ట్‌గా కెమెరా ముందుకు రాకముందే సీనియర్ దర్శకుల వద్ద శిక్షణ పొందారు.



# వేడుకగా నటి కీర్తిసురేష్ వివాహం

నటి కీర్తిసురేష్ వివాహం ఘనంగా జరిగింది. చివరి వరకూ పెళ్లి విషయంలో సస్పెన్స్ మెయింటెన్ చేసిన కీర్తి పది రోజులు ముందుగానే పెళ్లి విషయం చెప్పి అభిమానుల్ని సర్ ప్రైజ్ చేసింది. అప్పటి నుంచి కీర్తి సురేష్‌ని పెళ్లి కూతురు దుస్తుల్లో ఎప్పుడు చూస్తామా? అన్న ఎగ్జైట్ మెంట్ అందరిలోనూ పెరిగిపోతుంది. తాజాగా ఆ పెళ్లి ఘట్టానికి సంబంధించిన ఫోటోలను స్వయంగా తానే సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తన లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోని తట్టిల్‌ను వివాహం చేసుకుంది కీర్తి. నేడు గురువారం గోవా వేదికగా హిందూ సంప్రదాయంలో ఈ వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. ప్రస్తుతం పెళ్లి ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కీర్తి సురేష్ పసుపు, గ్రీన్ కలర్ కాంబినేషన్ చీర..రవిక ధరించింది. నుదిటిన బాసికం..పాపిడి బొట్టు..మెడలో పూల మాలలు....తలలో మల్లెపువ్వులు ధరించి ఎంతో అందంగా ముస్తాబైంది. కొత్త పెళ్లి కూతురు కళ్లద్దాలతో ఫోజులి వ్వడం ఇప్పుడు ట్రెండ్ గామారింది. ఆ రకమైన బ్లాక్ గ్లాసెస్ ని కీర్తి కళ్లకు ధరించింది. ఇక పెళ్లి కొడుకు కీర్తి మెడలో మూడు ముళ్లు వేస్తోన్న దృశ్యం చూడొచ్చు. ఆ సమయంలో కీర్తి భర్త వైపు చూస్తూ ఎంతో సంతోష పడుతుంది. మూడు ముళ్లు వేసిన అనంతరం భర్త ఆంటోనీ తట్టల్ కీర్తి నుదిటిన ప్రేమతో ముద్దాడారు. పెళ్లి కూతురు..పెళ్లి కొడు కులను పక్క పక్కనే కూర్చోబెట్టి పంతులు పెళ్లి క్రతవుకు సంబంధించిన పూజలు చేయించడం చూడొచ్చు.




# మీ సినిమా అనుకుని "ఫియర్"ని చూడండి

**- డైరెక్టర్ డా.హరిత గోగినేని**


హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 70 కి పైగా అవార్డులను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "ఫియర్" మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. హరిత గోగినేని మాట్లాడుతూ - "ఫియర్" స్క్రీన్ ప్లే ఓరియెంటెడ్ మూవీ. ఒక కాన్సెప్ట్ తో వెళ్తుంది. సరికొత్త స్క్రీన్ ప్లే ఉంది కాబట్టే 70 ఇంటర్నేషనల్ అవార్డ్స్ వచ్చాయి.

"ఫియర్"లో వేదిక డ్యూయల్ రోల్ చేసిందనే విషయాన్ని ఈ ఈవెంట్ లో రివీల్ చేస్తున్నాం. మా సినిమాకు యూఏ సర్టిఫికేషన్ వచ్చింది. ఫీమేల్ డైరెక్టర్స్ మనకు చాలా తక్కువ. మీ ఇంట్లో అమ్మాయి తీసిన సినిమా అనుకుని "ఫియర్" చూడండి అన్నారు.

## షికావత్ సార్‌తో
# త్రిప్తి రొమాన్స్



ఫహాద్ ఫాజిల్ ఇప్పుడు పరిచయం అవసరం లేని పేరు. మాలీవుడ్ లో ఎంతో పెద్ద స్టార్ అయినా? తన స్టార్ డమ్ రెట్టింపు అవ్వడానికి కారణం మాత్రం టాలీవుడ్ అన్నది వాస్తవం. 'పుష్ప' సినిమాలోకి పహాద్ ఎంటర్ అయిన తర్వాత నటుడిగా ఫహాద్ కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయన మలయాళంలో నటించిన సినిమాలు సౌత్ లో అన్ని భాషల్లోనూ అనువాదం అవ్వడం మొదలైంది. అప్పటి వరకూ ఆయన సినిమాలు కేవలం మాలీవుడ్ కే పరిమితమయ్యేవి. కానీ నేడు దక్షిణాదిన అన్ని భాషల్లో రిలీజ్ అవుతున్నాయి. 'పుష్ప ది రైజ్' రిలీజ్ అయిన నాటి నుంచి ఇప్పటి వరకూ మూడు నాలుగు సినిమాలొచ్చాయి. వాటికి ఇక్కడా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక 'పుష్ప-2' విజయంతో అన్ని భాషల్లోనూ తిరుగు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఫహాద్ పాజిల్ బాలీవుడ్ లోకి ఎంటర్ అవుతున్నాడు. ఇంతియాజ్ అలీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. 'ఇడియట్స్ ఆఫ్ ఇస్తాంబుల్' అనే టైటిల్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఫహాద్ కి జోడీగా యానిమల్ బ్యూటీ త్రిప్తీ డిమ్రీని హీరోయిన్ గా ఎంపిక చేయడం విశేషం. ఇదొక రొమాంటిక్ కామెడీ చిత్రం. హీరో-హీరోయిన్ మధ్య కొన్ని ఇంటిమేట్ సన్నివశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతం సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని సన్నాహాలు చేస్తున్నారు.



## 'వారధి'కి సెన్సార్ పూర్తి

తెలుగు తెరపైకి మరో యూత్ ఫుల్ లవ్ స్టోరీ రాబోతుంది. రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్ పై, పెయ్యాల భారతి, ఎం.డి. యూనస్ నిర్మాతలుగా, అనిల్ అర్కా - విహారికా చౌదరి హీరోహీరోయిన్లుగా, శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ 'వారధి'. తాజాగా ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెన్సర్ సభ్యులు ఈ సినిమాకు యు/ఎ సర్టిఫికెట్ జారీ చేసి చిత్ర యూనిట్ ను అభినందించారు.

ఈ సందర్భంగా దర్శకుడు శ్రీ కృష్ణ మాట్లాడుతూ, "ఈ కథ యూత్‌ను ఎట్రాక్ట్ లవ్, రొమాన్స్, థ్రిల్లర్ ఉండటంతో అందరిని ఆకట్టుకుంటుందని, ప్రేక్షకులందరికీ నచ్చే కథను అందించామనే నమ్మకం ఉందని తెలిపారు. ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సినిమా సాంకేతిక నిపుణుల కృషి, కథా కథనాల ప్రత్యేకత, నటీనటుల అభినయం చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని చిత్ర యూనిట్ పేర్కొంది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**